# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 25 ఆగస్టు 2024


## శివాలయం నందు నవగ్రహ మూల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం

**పీలేరు, ఆగస్టు 24 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని వాల్మీకిపురం పట్టణంలోని కోనేటి వీధి శివాలయం నందు నూతనంగా ప్రతిష్ట జరిగినటువంటి నవగ్రహ మూల విగ్రహములు ప్రతిష్టా కార్యక్రమంలో ముందుగా మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం నవగ్రహ మూలమంత్ర ప్రతిష్ట , కలన్యాస హోమం , రుద్రహోమం జరిగింది. ఈకార్యక్రమంలో వేద పండితులు శివకుమార్ శర్మ, చౌడేశ్వర శర్మ, సుధీర్‌కుమార్‌శర్మ, ఆలయ అర్చకులు గోనవరం శీనాస్వామి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త శంకరాచారి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయంలో పూజలు చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిన్నమండెం, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం చిన్నమండెం మండలం పడమటికోన గ్రామంలోని చౌడేశ్వరి దేవాలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంగళవాయిద్యాల నడుమ మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి

**- ఉదయం 6 గంటలకే అర్జీలు స్వీకరించిన మంత్రి**



**చిన్నమండెం, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఉదయం 6 గంటల నుండే ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. శనివారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో మంత్రికి విన్నవించుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ ద్వారా స్వీకరించిన అర్జీలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**





**రాయచోటి, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా అండర్-17 విభాగంలో వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ క్రీడా పోటీలలో ఓడిన వారు నిరుత్సాహపడకుండా రాబోయే క్రీడల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు.

**అన్నదానం గొప్ప పుణ్యకార్యం - మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి :**

అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణం, కొత్తపేట శివ రామాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.


ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణ మాసంలో దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవరుచుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# భక్తులతో పులకరించిన గండి క్షేత్రం









**చక్రాయపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త:**

మూడవ శ్రావణ మాస ఉత్సవాలు భక్తులతో శనివారం పులకరించిపోయింది ఉదయం నుండి జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల సైతం భక్తులు ఆలయానికి చేరుకొని ఆంజనేయస్వామిని దర్శించుకుని వారి మొక్కులను తీర్చుకున్నారు మూడవ శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణతో కనిపించింది సర్వదర్శనం 50 రూపాయల దర్శనం వంద రూపాయల దర్శనంతో పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి క్యూ లైన్లో లలో ఉండే భక్తులకు త్రాగునీరు సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా ఆలయ అధికారులు వారికి నీటి సదుపాయం కలుగజేశారు అలాగే ఆలయ ప్రాంగణమంతా చలువ పందిల్లు వేసి భక్తులకు చల్లదనాన్ని నింపారు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వాతావరణం కూడా చల్లగా ఉండడంతో భక్తులు ఆనందంగా గండి క్షేత్రంలో పలు దేవాలయాలను దర్శించుకుని పాపాగ్ని నది యందు సేత తీరారు అలాగే కళ్యాణ కట్ట వద్ద కూడా ఉదయం నుండి భక్తులు తలనీలాలు తీసుకోవడానికి బారులు తీరారు మూడవ శనివారం భక్తుల రద్దీ ఎక్కువ ఉంటుందని ముందు జాగ్రత్తతో ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య చైర్మన్ కృష్ణ తేజ భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూశారు గండి క్షేత్రానికి వచ్చిన భక్తులకు పలు కార్యక్రమాలు తలదించిపోయియి కోలటం చెక్కభజన తోలుబొమ్మలాటలు హరికథ వంటి కార్యక్రమాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి అన్నదానం కార్యక్రమం గండి క్షేత్రంలో భారీ ఎత్తున భక్తులకు దాతలు అన్నదాన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు ప్రధాన అర్చకులు కేసరి రాజా స్వాములు ఆలయ ప్రాంగణంలో వచ్చినటువంటి భక్తులకు హారతితో దేవుని దర్శనాన్ని లభించారు బస్సు సౌకర్యం రాయచోటి నుండి వచ్చినటువంటి ఆర్టీసీ బస్సులు పులివెందుల,ప్రొద్దటూరు నుండి గండి క్షేత్రానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ సౌకర్యం కల్పించింది దీంతోపాటు ఆర్కే వాల్యూ సిఐ నాగరాజు ఎస్సై భాస్కర్ రెడ్డి తన సిబ్బందితో భారీగా వచ్చిన భక్త జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు నిర్వహించారు.

## బదిలీలలో ఉద్యోగులకు స్థాన చలనం కలిగేనా?

**దవ్వూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

ఈనెల 30వ తేది లోపల వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు అలాగే కింది స్థాయి సిబ్బంది బదిలీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కార్యాలయాల్లో తిష్ట వేసిన అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యదర్శులకు బదిలీలు జరిగి స్థాన చలనం కలుగుతుందా అని పలువురు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ శాఖలో కొత్తగా తహసీల్దార్ నియమించబడ్డారు. అదే కార్యాలయంలో గత తెలుగుదేశం, వైకాపా ప్రభుత్వంలో విధులు నిర్వహించి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వంలో ఇక్కడే ఉన్నారు. ఆయనకు బదిలీ జరుగుతుందా లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీలపై పెద్దగా చర్చ లేకపోయినా గ్రామ రెవెన్యూ అధికారులు బదిలీలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. మండలంలో ఇడమడక, కానగూడూరు, దువ్వూరు, గుడిపాడు, చింతకుంట గ్రామ రెవెన్యూ అధికారులకు మంచి గిరాకి ఉంది. ఇక్కడ భూ సమస్యలు, ఇతర భూమి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఈ గ్రామాలకు చెందిన వీఆర్‌ఓలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈ 5గ్రామాలలో వీఆర్‌ఓలుగా బదిలీ చేసుకునేందుకు ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. వీఆర్‌ఓలు ఇప్పటికే తెలుగుదేశం పార్టీలోని గ్రామా, మండల స్థాయి నాయకులను కలుస్తూ తమకు మంచి గ్రామాన్ని కేటాయించాలని కోరుతున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శుల్లో పెద్దగా బదిలీలు లేకపోయిన ఇద్దరు, ముగ్గురు బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న నాగేంద్ర 5సంవత్సరాలు పూర్తి అయినందున ఆయన బదిలీ అయ్యే అవకాశం స్పష్టంగా కనబడుతుంది. ఈ బదిలీలలో నైనా మండలంలోని ప్రజలకు సేవ చేసే గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు వస్తారని ఆశిద్దాం. ఏదిఏమైనా ఉద్యోగుల బదిలీలు మండలంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

## ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్

వార్త 2లో

## పంచాయతీల అభివృద్ధికి పూర్వవైభవం

**జనసేన సమన్వయకర్త బసివి రమేష్**




**బద్వేలు , ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి పూర్వవైభవం వస్తుందని కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించడం ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని జనసేన నియోజకవర్గ సవన్వయకర్త బసివి రమేష్ అన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , పంచాయతీరాజ్ శాఖామంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 13326 పంచాయతీలలో గ్రామ సభలు జరగడం జరిగిందని అందులో బద్వేలు నియోజకవర్గంలోని 86 పంచాయతీలలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలలోప్రజలు విరివిగా పాల్గొని పంచాయతీలకు వచ్చే నిధులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రటరీలు, ప్రజలు కలిసికట్టుగా మాట్లాడుకుని వచ్చే నిధుల ద్వారా ఏ గ్రామంలో అభివృద్ధి చేపట్టాలి, వాటి వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి అనేదానిపై చర్చించడం జరిగింది. గత ఐదేళ్లలో గ్రామాలలో ఎక్కడా అభివృద్ధి జగరకపోవడంతో నేడు ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకారం అందించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే ఉపాధి హామీగురించి పంచాయతీలో ఎక్కడ పనులు చేయాలి, ఎన్ని పనులను ఎంచుకోవాలనే దానిపై చర్చించడం జరిగింది. ఇలా పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టడం నేడు గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, వెంకటసుబ్బయ్య, గోపవరం మండల నాయకులు సురేంద్ర, మస్తాన్, వెంకటసుబ్బయ్య, తరుణ్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఆంధ్రా ఊటి మదనపల్లెలో ఎండలు..భగ..భగ

**ఆందోళన చెందుతున్న వృద్ధులు, పిల్లలు**



**మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

ఆంధ్రా ఊటిగా పేరుపొందిన మదనపల్లె ప్రాంతంలో ఎండలు బగ్గుమంటున్నాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బానుడు విశ్వరూపం చూపుతున్నాడు. ఎప్పుడూ లేని విదంగా ఈ ఎండలు చల్లని ప్రదేశంపై తట్టుకోలేని విధంగా సెగలు వస్తున్నాయి. మద్యాహ్నం సమయంలో ఈ ఎండలకు జన సంచారం లేకుండా పోతోంది. పట్టణంలో ఉండే జాతీయ రహదారి సైతం నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాష్ట్రంలోనే ఏకైక వేసవి విడిది అయిన హార్సీలిహిల్స్‌కు సమీపాన ఉన్న ఈ పట్టణం బయట ప్రాంతాల వారు వేసవిలో విశ్రాంతి పొందేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడ కూడా ఎండలు ఎక్కువై ఉక్కపోత ఉండడంతో ఇబ్బందిగా మారుతోంది. పట్టణంకు చుట్టుపక్కల ఉన్న కొండలు, అడవులు చెట్లును నరికివేయడం, వాతావరణ కాలుష్యం వల్ల ఎండలు ఎక్కువుగా వచ్చేందుకు కారణం అవుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చల్లటి పానియాలను తాగి సేద తీరుతున్నారు. కొబ్బరి బొండాలు, శీతల పానియాలకు ఈ వేడి వల్ల మంచి డిమాండ్ ఏర్పడింది. ఆరోగ్యవరం వాతావరణ కేంద్రంలో నమోదైన ఉష్ణోగ్రతను చూస్తే ఎప్పుడూ లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రత 37డిగ్రీల నమోదు అవుతుంది.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు





**బద్వేలు అర్బన్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం వీరేశాచారుల్య ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం ,కుంకుమార్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. 9వవార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు సతీమణి నాగమణి, చెన్నంపల్లె పాఠశాల ప్రదానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, వెంకటరమణారెడ్డి, సతీమణి సావిత్రమ్మ కుటుంబసభ్యులతో పాటు మేస్త్రి ప్రసాద్‌కు శ్రీవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. మూడవ శనివారం శ్రావణ శనివారం సందర్భంగా తెల్లవారుజామునుంచి పలువురు భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.వీరికి ఆలయ నిర్వాహకులు కమిటి సభ్యులు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు.

# ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్

ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కాగా చేయాలి

– రాష్ట్ర భూ పరిపాలనశాఖ అదనపు కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి



**రాయచోటి, ఆగస్టు 24, ప్రభాతవార్త:3**

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కాగా చేయాలని రాష్ట్ర భూ పరిపాలనాశాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, రెవెన్యూ అధికారులతో రాష్ట్ర భూ పరిపాలనశాఖ అదనపు కమిషనర్ సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ సూచనలు, సలహాలు చేశారు. రికార్డ్స్ ఆఫ్ రీ వెరిఫికేషన్‌కు సంబంధించి ఒక నిర్దిష్టమైన ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని సదరు ప్రొఫార్మాలోని అన్ని అంశాలకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి తహసీల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు,పంపిణి

**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 24,ప్రభాతవార్త:**



రాష్ట్ర రవాణ క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి ఆయన సతీమణి హరితమ్మ వివాహవార్షికోత్సవం సందర్భంగా బండిపల్లె వద్దనున్న వృద్దుల అనాధ శరనాలయంలోని వృద్దులకు శనివారం పండ్లు,బ్రెడ్లు తినుబండారాలు రాజంపేట పార్లమెంట్ డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీనాయక్ పంపిణి చేశారు.ఈ సందర్బంగా షఫీనాయక్ మాట్లాడుతూ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరెళ్ల ఉండాలని,5 ఏళ్లలల్లో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విదాల అభివృద్ధి చేయాలని కొరుకుంటున్నామని ఆయన అన్నారు. చిన్న వయస్సులోనే రాయచోటి కంచుకోటను బద్దల కొట్టి మంత్రి పదవి అలంకరించారు.రాబోయే 10 ఏళ్ల వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆంధ్రప్రదేశ్ ను అన్ని విదాల అభివృద్ధి చేయాలని,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వై రవీంద్రనాథ్ తెదేపా నాయకులు,కావలి ఆంజనేయులు తెదేపా గంగాధర్,షేక్ మస్తాన్,చంద్ర,షేక్ ఇమ్రాన్,సాదిక్ రఫిక్ భాష,ఈశ్వర్,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముద్దలదొడ్డిలో మురిపిస్తున్న ఖరీఫ్‌వేరుశనగ




**తంబళ్లపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లి (ముద్దలదొడ్డి) పంచాయతీలో మండలంలో ఎక్కడా లేని విధంగా ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగు విస్తృతంగా చేపట్టారు. వేరుశనగ పంట సాగుకు ఎకరాకు సుమారు 12 వేలకు పైగా ఖర్చు అవుతున్నా స్థానిక రైతులు ఈ ఏడాది అప్పులతో సాహసం చేసి వేరుశనగ సాగు చేపట్టారు. వవారి ఆశలకు అనుగుణంగా సకాలంలో వర్షాలు కురవడంతో పాటు వ్యవసాయాధికారులు విత్తన కాయలు సరఫరా చేయడంతో పంట ఆశాజనకంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. ఇంకో రెండు వారాల్లో మరో మారు వానదేవుడు కరునిస్తే వేరుశనగ పంట నష్టం లేకుండా అంతో ఇంతో ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయి. మండలంలో ఏడాది వేరుశనగ పంట సాగుపై మండల రైతులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలో ఈ ఏడాది పంట సాగు మంచి దిగుబడి సాధిస్తే రాబోయే రోజుల్లో వేరుశనగ పంట పూర్వ వైభవం సంతరించుకుంటుంది.

# పంచాయతీ రికార్డులు పారదర్శకంగా ఉండాలి

**తంబళ్లపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని పంచాయతీలకు చెందిన రికార్డులు పారదర్శకంగా నిర్వహించుకోవాలని సీనియర్ ఆడిటర్ రుద్ర వెంకట సాయి కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో 2023–24 ఆర్థిక ఏడాది కోసువారిపల్లి, గోపిదిన్నె, ఎర్రసానిపల్లె, పంచాలమర్రి పంచాయతీలకు చెందిన జమా ఖర్చులు లెక్కల వివరాలను ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మిగతా పంచాయతీల కార్యదర్శులు తమ పంచాయతీల పరిధిలో వచ్చిన జమా ఖర్చుల వివరాలపై వెంటనే ఆడిట్ నిర్వహించుకోవాలని కోరారు. ఆయన వెంట ఏవో ఆనంద్‌కుమార్, ఈవోఆర్‌డీ దిలీప్‌కుమార్ నాయక్, కార్యదర్శులు నరసింహులు, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**బద్వేలు అర్బన్ , ఆగస్టు 24 (ప్రభాతవార్త):**



పట్టణంలోని భాష్యం పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ కుంచాల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, రాధా, గోపిక, గోపాలకుడు వేషధారణతో అందరిని ఆకట్టుకుఆన్నరు. అలాగే విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మహా విష్ణువు యొక్క 8వ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినోత్సవాన్ని కృష్ణాష్టమి పండుగగా జరుపుకుంటామని తెలిపారు. అలాగే శ్రీ కృష్ణుని వృత్తాంతం వివరిస్తూ ధర్మం,అహింస , నిజాయతీపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుంచాల సౌమ్య, ప్రధానోపాధ్యాయులు రామ్ తుల్లా , తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళకు అన్యాయం చేసి కువైట్‌లో దాక్కున ఉమామహేశ్వర్‌ను ఆంధ్రాకు రప్పించాలి

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

మాయ మాటలు చెప్పి నాగిపోగు కవితకు అన్యా యం చేసి కువైట్‌లో దాక్కు న్న ఉమా మహేశ్వర్‌ను వెంటనే ఆంధ్రాకు రప్పించాల ని ప్రజా సంఘాల నాయకు లు ఏపీ రాష్ట్ర దళిత వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిపోగు నారాయణ బాధితురాలు కవిత కుటుంబ సభ్యులు కోరారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ కవిత ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఈ ఎపేద కుటుంబానికి చెందిన యువతికి న్యాయం జరిగేందుకు వెంటనే ముద్దాయిని ఆంధ్రాకు రప్పించాలని కలెక్టరు, ఎస్పీలను కోరారు. లేదంటే సెప్టెంబరు నెల 2వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా దళిత సంఘాలతో ధర్నా చేపడతామని రాష్ట్ర నాయకుడు నారాయణ డిమాండ్ చేశారు.

# బిల్లులు లేని బంగారు పట్టివేత



**కడప క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ ఇన్‌ఛార్జి పోలీసు అధికారి, అదనపు ఎస్పీ జి.వెంకట రాముడు ఉత్తర్వుల మేరకు శనివారం కడప వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి అయిన తనకు రాబడిన సమాచారం మేరకు ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి, సిబ్బందితో 2వ గాంధీ బొమ్మ వద్దకు వెళ్లి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటారు సైకిల్ మీద బ్యాగు తగిలించుకొని వస్తుండగా అనుమానంతో అతన్ని ఆపి తనిఖీ చేయగా అతని పేరు దేశ్‌ముఖ్ భరత్ రాజరావ్ అని తేలిందని భాస్కర్‌రెడ్డి తెలిపారు. బీకేఎం వీధిఅని చెప్పాడని అతని వద్ద 1.560 కేజీలు బంగారు బిస్కెట్లు, కడ్డీలు ఉండడంతో వాటికి చెందిన బిల్లులు లేకపోవడంతో స్వాధీనం చేసఉకోవడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు రూ.1.05కోట్లు ఉంటుందన్నారు. భరత్ రాజ రావ్ బంగారాన్ని బిల్లులు లేకుండా మరియు జీఎస్‌టీ కట్టకుండా బ్లాక్‌లో అమ్ముతూ ఉన్నందున పై బంగారాన్ని పంచనామా ద్వారా స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఇన్‌కం ట్యాక్స్ శాఖ, తిరుపతి వారికి రిపోర్టు ద్వారా అప్పగించడం జరిగిందన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని బెటాలియన్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**రామాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



కర్నూలు–చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని బెటాలియన్ కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్యకు తీవ్ర రక్త గాయాలు అయినట్లు ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. సంఘటనా స్థలానికి ఎస్సై తన సిబ్బందితో చేరుకొని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వార్డు ప్లానింగ్ సెక్రటరీపై చర్యలు

:కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సస్పెండ్ చేసిన అధికారులు

**బద్వేలు , ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సచివాలయంలో పనిచేస్తున్న వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులర్ సెక్రటరీ బయ్యారపు శేఖర్‌ను మున్సిపల్ అధికారులు సస్పెండ్ చేశారు. వారుతెలిపిన వివరాల మేరకు బద్వేలు పురపాలక సంఘం మడకలవారిపల్లె సచివాలయంలో అయిన బయ్యారపు శేఖర్ వార్డు ప్లానింగ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అతని పరిధిలోని ప్రభుత్వ స్థలంలో సర్వేనెంబరు 977/ 3లో 2.34 ఎకరాల స్థలంలో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టారు. దీనిపై వాటర్ ప్లానింగ్ అండ్ రెగ్యులర్‌సెక్రటరీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కలెక్టర్‌కు కొంతమంది ఫిర్యాదు చేయడంతో గతంలో పరిశీలన జరిపారు. విచారణ జరిపిన అనంతరం నేడు వచ్చిన నివేదిక మేరకు జిల్లా మేజిస్ట్రేట్ అయిన కలెక్టర్ ఆదేశాలమేరకు బద్వేలు మున్సిపల్ కమిషనర్ అతడిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అనధికారికంగా నిర్మాణాలు చేపట్టినా వార్డు ప్లానింగ్ సెక్రటరీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు సీసీఏ రూల్స్ 1991 మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినట్లు బద్వేలు కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.

# ప్రజాదరణ పొందుతున్న చల్లా రాజన్న అన్నదాన కార్యక్రమం




**ప్రొద్దుటూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, పౌర్ణమి సంధర్భంగా నిర్వ హించే అన్నదాన కార్యక్రమా నికి ప్రజల నుండి ఆదరణ లభిస్తుంది. అందులో భాగం గా శనివారం స్థానిక మైదు కూరు రోడ్డులోని అన్వర్ ధియోటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమా న్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. శ్రావణ శనివారం కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండి దేవాలయాలకు వారి పనులు నిమిత్తం వచ్చే వారు కూడ ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తాను పేదరికం నుండే అంచెలంచెలుగా ఈ స్థాయికి వచ్చానని, ఈ తరుణంలో ప్రొద్దుటూరు పట్టణంలోని నిరాశ్రయులు, పేదలు, వివిధ రకాల పనుల కోసం పట్టణానికి విచ్చేసే ప్రజల కోసం తాను దాదాపు 3 సంవత్సరాల నుండి ప్రతి శనివారం రద్దీ కలిగిన పాత బస్టాండ్, పాత అన్వర్ ధియోటర్ వద్ద, పౌర్ణమి సంధర్భంగా, టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అన్నదానం నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజలు ఆహారం స్వీకరించి, తన కుటుంబాన్ని ఆశీర్వదిస్తే చాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, జయచంద్ర యాదవ్, నల్లం రవిశంకర్, రామయ్య గౌడ్, నాయీ బ్రాహ్మణ శ్రీనివాసులు, టైలర్ ప్రసాద్, బిసి నాయకులు రామచంద్రరాజు, సోమాపురం చక్రవర్తి, నేలటూరు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్యమా.. అయితే ఛలో మదనపల్లి..!

**తంబళ్లపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు అన్ని వ్యాధులకు చికిత్సలు చేస్తారని నమ్మకం. అయితే కొన్ని విభాగాలు బోర్డులైతే ఉన్నాయి. కానీ డాక్టర్లు ఉండరు. సీహెచ్‌సీలో దంత వైద్య విభాగంలో గతంలో పనిచేసిన డాక్టర్లు వైద్య సేవలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆరు మాసాల క్రితం వచ్చిన దంత వైద్యురాలు డిప్యుటేషన్‌పై తనకు సౌకర్యవంతంగా ఉన్న ఆసుపత్రికి వెళ్లడంతో తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్యం కరువైంది. జిల్లా, రాష్ట్ర సరిహద్దులోని వెనకబడిన తంబళ్లపల్లె ఆసుపత్రిలో పనిచేయాల్సిన డాక్టరును విలాసవంతమైన పట్టణానికి డిప్యూటేషన్‌పై ఉన్నతాధికారులు పంపడం హాస్యాస్పదం. తంబళ్లపల్లె సీహెచ్‌సీలో పనిచేస్తున్న దంత వైద్యురాలు సుమలతను శ్రీకాళహస్తికి డిప్యుటేషన్‌పై పంపారు. తంబళ్లపల్లె ఆసుపత్రికి ప్రతి రోజు రోగులు దంత వైద్యం కోసం వచ్చి నిరుత్సాహంగా తిరిగి వెళ్లడమో చికిత్స అత్యవసరమైతే మదపల్లి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లక తప్పడం లేదు. ఇప్పటికైనా జిల్లాఉన్నతాధికారులు స్పందించి శ్రీకాళహస్తిలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న దంతవైద్యురాలిని వెంటనే తంబళ్లపల్లె సీహెచ్‌సీకి రప్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శుభ పరిణామం..



**కడప కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

వైసీపీ జిల్లా అధ్యక్షులుగా పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం ఇన్‌ఛార్జి నరేన్ రామాంజులరెడ్డిలు నియమితులు కావడం శుభ పరిణామమని వైఎస్‌ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి అన్నారు. శనివారం కడప నగరంలోని వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, సికె.దిన్నె జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజనేయులరెడ్డిలను వేరు వేరుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ జిల్లా నాయకులు మాజీ వార్డు మెంబర్ సీహెచ్ సునీల్‌కుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# 28వ డివిజన్‌లో డ్రైనేజీ, చెట్ల తొలగింపు



**కడప కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

నగరంలోని 28వ డివిజన్‌లో వాసవీ కాంప్లెక్సు ఎదురుగా శారదా నిలయం స్కూలులో డ్రైనేజీ పూడిక చెట్ల కొమ్మలను శనివారం కార్పొరేషన్ సిబ్బందితో తొలగించడం జరిగిందని టీడీపీ యువ నాయకులు బి.అబ్దుల్లా అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్‌లో ఇంతకు ముందు డ్రైనేజీ సమస్యలు ఉండడం వల్ల కార్పొరేషన్ సిబ్బందికి తెలిపి వారి నుంచి డ్రైనేజీలో పూడిక, కరెంటు స్తంబాలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందన్నారు. 28వ డివిజన్‌లో ఏ సమస్యలు ఉన్నా త్వరగా పరిష్కరించడంలో ఆయన ముందుండి చేయగలడు. ఈ కార్యక్రమంలో కమాల్, రఫీ, బాబు, అల్లాబకాష్, సౌకత్ అలీ పాల్గొన్నారు.

# ప్రథమ బహుమతి సాధించిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు సన్మానం

**కడప కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

చదువుతో పాటు సాంస్కృతిక, సేవా రంగాల్లో రాణించాలని విద్యార్థినిలకు కడప ఎస్‌కే ఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.సలీం బాషా సలహా ఇచ్చారు. ఆగస్టు 15న విజయవాడలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మా కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు స్రవంతి, నఫియా, శ్రీవాణిలు పరేడ్‌లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు. శనివారం కడప మహిళా డిగ్రీ కళాశాలలలో ముగ్గురు విద్యార్తులను ప్రిన్సిపల్ డా.సలీంబాషా, ఎన్‌సీసీ ఆఫీసర్ డా.స్వరూప సన్మానించారు. కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.సీవీ కృష్ణవేణి, కంప్యూటర్స్ డిపార్ట్‌మెంట్‌ఇన్‌ఛార్జి హరిత, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రాఘవేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి ఎరుగని నేత హసీనా..

**షేక్ హసీనా.. ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తోన్న పేరు. బంగ్లా జాతిపిత కూతురుగా ప్రపంచంలోనే అత్యధిక కాలం ఏలిన మహిళా దేశానేతగా. బంగ్లాదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఐరన్ లేడీగా.. ఎన్నో కీర్తికిరీటాల్ని సొంతం చేసుకున్న నాయకురాలు. నాన్న నమ్మిన్న సిద్ధాంతాలకు కట్టుబడి.. స్వదేశం కోసం ఆమె అలుపెరుగని పోరాటమే చేశారు!**



అది ఆగస్టు 15, 1975 ఢాకా నగరం అప్పుడే నిద్రలేస్తోంది. ఆకస్మాత్తుగా బుల్లెట్ల శబ్దం. అదెక్కడో కాదు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ వ్యక్తిగత నివాసంలోనే. ఆర్మీ ఇంటిని చుట్టుముట్టిందని ఆ కుటుంబానికి అర్థమైంది. అంతా ఒక గదిలో దాక్కున్నారు. కాల్పులు నిలిచిపోయాయనుకుని ఆయన బయటకు వచ్చారు. వెంటనే ఆర్మీ అధికారులు ఆయన్ని చుట్టుముట్టి, బుల్లెట్ల వర్షం కురిపిచారు. 18 తూటాలు శరీరాన్ని ఛిద్రం చేశాయి. ముజిబుర్ రక్తపు మడుగులో పడిపోయారు. కుటుంబంలో అందరూ చనిపోయారు. కానీ, ఈ మారణకాండ నుంచి ఆయన ఇద్దరు కూతుళ్లు తప్పించుకున్నారు. ఎందుకంటే వాళ్లిద్దరూ అప్పుడు జర్మనీలో ఉన్నారు. వారిలో ఒకరే బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్ రాయబారి, తన కుటుంబ మరణవార్త వినిపించిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటి నుంచీ హసీనా జీవితం మారిపోయింది. అలాంటి పరిస్థితుల నుంచి బంగ్లా ప్రధాని అయ్యేవరకూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు హసీనా.

ఐదుగురు పిల్లల్లో పెద్దవారు హసీనా. 1947లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జన్మించారు. తండ్రి అప్పటికే రాజకీయనాయకుడు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చురుగ్గా ఉండేవారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనేకసార్లు ఆయన్ని అరెస్టు చేసింది. అందుకే హసీనా, ఆమె తోబుట్టువులకు అందరి పిల్లల్లా నాన్నతో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పే అనుభూతులే లేవు. తండ్రి ముజిబుర్, పాకిస్థానీ డిక్టేటర్ల గురించి చెప్పిన విషయాలూ, ఆయన్ను జైలుపాలు చేయడం..లాంటి పరిస్థితులు చిన్నారి హసీనాను ఆలోచింపజేసేవి. పాకిస్థాన్ మీద వ్యతిరేకతను పెంచాయి. ఢాకా యూనివ్సటీలో చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు హసీనా. 1967లో న్యూక్లియర్ సైంటిస్ట్ వాజీద్ మియాను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పటికి బంగ్లాదేశ్ ఉద్యమం మరింత బలం పుంజుకుని 1971లో భారత్ సాయంతో బంగ్లా స్వతంత్ర దేశంగా ఏర్పడింది.

.. ద్వేషం పెంచుకోలేదు!.. నాన్న బంగ్లా అధ్యక్షుడు అయ్యారు. అంతా బావుంది కదా అనుకుని జర్మనీలో ఉననన భర్త దగ్గరకు వెళ్లిపోయారు హసీనా. 1975 జులైలో కుటుంబమంతా తనను చూడ్డానికీ వచ్చారు. అయితే, అదే వాళ్ల చివరి చూపని అనుకోలేదామె. తరవాత నెలరోజులకే కుటుంబమంతా చనిపోయారన్న వార్త విన్నారు. తండ్రి మృత్యుబడిలోకి జరిగిపోయిన ఆ రాత్రి ఆమెకు ఎప్పటికీ పీడకలే. కానీ ఆమె దాన్నే తలచుకుంటూ కుమిలిపోలేదు. అది జరిగిన కొద్ది రోజులకే హసీనా ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధీని కలిశారు. భారత్‌లో ఆరేళ్లు నివసించారు. ఢాకాలో సైన్యం దేశాన్ని చేతుల్లోకి తీసుకుంది. దాంతో ఆమెకు ఇంటికి వెళ్లడమూ కష్టమైంది. కానీ ఎన్నో సంప్రదింపులతో ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టగలిగారు హసీనా. కుటుంబన్ని పొట్టనబెట్టుకున్న సమాజాన్ని ద్వేషించకుండా.. ఆ దేశానికే సేవ చేసేందుకు.. 1981లో నాన్న స్థాపించిన పార్టీ అవామీ లీగ్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వేలమంది ప్రజలు ఎయిర్‌పోర్టు నుంచి ఇంటి వరకూ ఆమెకు స్వాగతం పలికారు. 15 పార్టీలను కూడగట్టి మిలిటరీ రెజీమ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. 1983లో ఆర్మీ ఢాకా యూనివర్సిటీలోకి ప్రవేశించి విద్యార్థుల మీద కాల్పులు జరిపింది. దానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తోన్న హసీనాను ఆర్మీ కళ్లకు గంతలు కట్టి మరీ కస్టడీలోకి తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు నిత్యం జరిగేవి. ఇలా ఎన్నో నిర్భంధనలు.. 19 సార్లు హత్యాయత్నాలూ.. హసీనాను ఏమీ చేయలేకపోయాయి. 1996లో మొదటిసారి ప్రధాని అయ్యారామె ఆ తరవాత

కథ మారింది. 2008 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు మొత్తం ఐదు పర్యాయాలు ప్రధానిగా వ్యవహరించి ప్రపంచంలోనే ఎక్కువకాలం పాలించిన మహిళగానూ చరిత్ర సృష్టించారు. అనేక సంస్కరణలలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త

పుంతలు తొక్కించారు. ప్రభుత్వ సృష్టించారు. అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ విధానల్లో మిలిటరీ జోక్యం కల్పించుకోకుండా చేశారు. తండ్రి నుంచి నేర్చుకున్న లౌకికవాదాన్ని ప్రోత్సహిస్తూ మైనారిటీల మద్దతునీ దక్కించుకున్నారు. కానీ అప్పట్లో తండ్రి తెచ్చిన రిజర్వేషన్లే.. నేడు ఆమెను గద్దె దిగేలా..

చివరికి దేశాన్నీ వీడేలా చేయడం బాధాకరం.

## వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో పీర్ల మాన్యం భూముల సర్వే

పీలేరు, ఆగస్టు 24 ప్రభాతవార్త:



మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ పరిధిలో గల పీర్లమాన్యం భూములను శనివారం జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ నేతత్వంలో స్థానిక రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ వసీం అక్రమ్ మాట్లాడుతూ దొడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 2022లో 14.84 ఎకరాలు సర్వేనెంబరు 106లో 2.46 ఎకరాలు పీర్ల మాన్యం ఉందన్నారు. దురాక్రమణల బారి నుంచి పీర్లమాన్యం భూములను కాపాడేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆభూములను సమగ్రంగా సర్వే చేయించి స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా సరిహద్దులు ఏర్పాటు చేసి పరిరక్షిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పీలేరు మండల సర్వేయర్లు హరి, అన్నపూర్ణ వీఆర్ఓ రవి, పీర్ల మాన్యం ముతవల్లీ మోదిన్‌బాష(బుజ్జు), వంశపారం పర్య ముజావర్లు పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కేవి.పల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త:



మండలంలోని కేవి.పల్లె ఎంపీడీఓపై కేవి.పల్లె మండల వైకాపా కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు సీకే యర్రమరెడ్డి,ఎంపీటీసీ, సర్పంచిలు కలెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. మండల అభివద్ధి పనులకు సంబంధించిన అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. రూ.30లక్షలు జడ్పీ నిధులకు సంబంధించి ఎస్టిమేషన్లు తయారుచేసి ఫైల్ సిద్దం చేశారు. ఆఫైల్‌పై ఎంపీడీఓ సంతం చేయడానికి ఎంపీడీఓ నిరాకరించారు. ఈవిషయమై వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :



పట్టణంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు టిడిపి నాయకులు నాగూర్‌వల్లి(షోయాప్ శీన) తెలిపారు. శనివారం 14వ వార్డులో అభివృద్ధి పనులకు జేసిబితో చేపట్టారు. వార్డులో ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అడుగుజాడల్లో నడిచి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

## నైపుణ్యాలు మెరుగుపడితేనే ఉద్యోగ అవకాశాలు

ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశం ఎక్కువుగా ఉంటాయని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంటు సెల్, రీసర్చ్ అండ్ డెవలప్‌మెంటు సెల్ సంయుక్తంగా ఐబిఎం స్కిల్స్, బిల్డ్ బూట్ క్యాంపు నైపుణ్య శిక్షణా తరగతులు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ బీటక్ ఫైనల్ ఇయర్, మూడవ సంవత్సర విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్స్ పెంపుందించుకునేందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు డాక్టర్ షఫి, డాక్టర్ గంగాధర్‌రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, విభాగాదిపతులు పాల్గొన్నారు.

## శ్రీక్రిష్ణ ఆలయాన్ని సందర్శించిన రామచంద్రయాదవ్

మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనప గుట్ట వద్ద ఉన్న గోవర్ధనగిరిలో శనివారం శ్రీక్రిష్ణ ఆలయాన్ని బిసివై పార్టీ అధినేత రామ చంద్రయాదవ్ సందర్శించారు. ఆలయంలో ఆయనకు కమిటీ సభ్యులు గణ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీక్రిష్ణాష్టమి సందర్భంగా భక్తులకు ఉచితంగా భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముందస్తుగా ఆయన శ్రీక్రిష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## హ్యాబిలేట్ లెర్నింగ్ కంపెనీతో మిట్స్ ఎంఓయు

కురబలకోట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్ కంపెనీతో మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవగాహన ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ యువరాజ్ తెలిపారు. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులు, అద్యాపకులు, స్కిల్ బెస్ట్ ట్రైనింగ్ కంపెనీద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. పారిశ్రామిక శిక్షణా తరగుతుల అతిధి లెక్చరర్ కార్యక్రమాలను అందించడానికి ఈ ఒప్పందం కుదుర్చుకొన్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇంటర్‌నిష్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కావల్సిన శిక్షణనుకంపెనీ సమకూర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్, ప్రిన్సిపాల్ సి.యువరాజ్‌లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు తెలిపారు.

## విద్యుత్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

గాలివీడు, ఆగస్టు 24(ప్రభాతవార్త):

సెప్టెంబర్ 5న విద్యుత్ కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన స్థానిక విద్యుత్ కార్యాలయంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్లు, మీటర్ రీడర్స్, పీసు రేటులో పనిచేస్తున్న స్టోర్స్ హమాలీలు, బిల్ కలెక్టర్లు, జెన్కో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థలలో పనిచేసే ప్రతి కార్మికుడినీ రెగ్యులర్ చేయాలని, 2022 పీఆర్‌సీ వేతనాల అరియర్స్ వెంటనే చెల్లించాలని, నూతన ఆపరేటర్లకు పాత ఆపరేటర్లతో సమానంగా రూ.27,953 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, వెంకటరమణ, ధనుంజయ్‌నాయక్, సాయి, శ్రీనివాసులు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల నిధులు పక్కదారి

విచారణకు టిడిపి నేతలు డిమాండ్

కురబలకోట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



వైసిపి పాలనలో అక్రమాలకు అవినీతికి అంతేలేదని కురబలకోట మండల టిడిపి నేతలు జంగా రాఘవరెడ్డి, రెడ్డిశేఖర్‌లు ఆరోపించారు. శనివారం వారు హైస్కూల్ కమిటీ ఛైర్మెన్ రఫితో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కురబలకోట జడ్పీహైస్కూల్ వైసిపి పాలనలో నాబార్డు నిధులు రనూ.70లక్షలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ నిధులతో హైస్కూల్‌లో చేపట్టిన పనులు ఎక్కడని వారు ప్రశ్నించారు. ఆ పాఠశాలను సందర్శించిన టిడిపి నేతలు పనులన్నీ అంసపూర్ణంగానే నిలిచిపోయాయన్నారు. లక్షలు ఖర్చు చేసినా విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేవని తెలిపారు. చేయని పనులకు బిల్లులు చేసుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిధులు దుర్వినియోగంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో 333మంది విద్యార్థుల ఉండగా మంచినీటి సరఫరా అంతంతమాత్రంగానే ఉందని నీళ్ళల్లో పురుగులు పడ్డాయన్నారు. పనులు అసంపూర్ణంగా ఉన్నాయని చేయకపోయినా బిల్లులు పెట్టుకొన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు ఆరోపించారు. నాడు-నేడు పనులపై భారీగా అక్రమాలు జరిగాయాని దీనిపై జిల్లా కలెక్టర్ డిఈఓలకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యాశాఖమంత్రి లోకేష్ దృష్టికి సైతం తీసుకెలుతామని స్పష్టం చేశారు.

## రవిచంద్ర సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

గాలివీడు, ఆగస్టు 24(ప్రభాతవార్త):




పట్టణంలోని స్థానిక రవిచంద్ర సీబీఎస్ఈ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కరెస్పాండెంట్లు షింటో ఇమ్మానుయల్, సైజుథామస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో విశేషంగా ఆకట్టుకున్నారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు ఉట్టి కొట్టే తీరు అందరినీ ఆకట్టుకొంది.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లీజాజాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయాల మార్కెట్‌లో అనుమతి లేకుండా రూము నిర్మాణం

ప్రొద్దుటూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని తాత్కాలిక కూరగాయల మార్కెట్లో కొందరు వ్యాపారస్థులు అనుమతి లేకుండా నిర్మించుకోవడం విమర్శలకు దారి తీసింది. నూతన కూరగాయాల మార్కెట్‌లో కేవలం ఓపన్ దుకాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఉండగా రూము నిర్మించుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. తక్షణమే మున్సిపల్ అధికారులు మున్సిపల్ నిబంధనల మేరకు రూమును తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఈ విశయమై ఫోను ద్వారా మున్సిపల్ కమీషనర్‌ను వివరణ కోరగా రూము నిర్మాణం తమ దృష్టికి రాలేదని ఒకవేళ మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రూము నిర్మిస్తే పరిశీలించి తొలగిస్తామని తెలిపారు.

## అవినీతి ఏసీపీ మునిరత్నంపై చర్యలు తీసుకోవాలి

టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో అవినీతి లంచగొండితనంతో పట్టణ ప్రణాళిక అధికారి అక్రమ నిర్మాణాలకు అనుమతిస్తున్నారని తక్షణమే అవినీతి అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు అన్నారు. శనివారం స్థానిక సూపర్‌బజార్ రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని వారు పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగంలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి చేసే అధికారిణి ఇంతవరకు చూడలేదని అన్నారు. పట్టణంలో రోడ్డును ఆక్రమించి భవణాలు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులకు చలనం లేకపోవడం దురదృష్టకరం అన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికమై ప్రజలు అసౌకర్యానికి గురువుతున్నారని వెంటనే మున్సిపల్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టర్ చొరవ చూపి పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ అవినీతికి అలవాటు పడ్డ పట్టణ ప్రణాళిక అధికారి మునిరత్నం అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అవినీతి అధికారిణి ప్రోత్సహిస్తే పట్టణ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. తక్షణమే అవినీతి అధికారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, రేషన్ బియ్యం మాఫియా నిర్మూళనకై వరద వర్గం ప్రమాణం చేయాలి

మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని వివిధ శాఖల కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులతో అవినీతి చేయనని ప్రమాణం చేయించే ముందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు టిడిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక, రేషన్ బియ్యం మాఫియా నిర్మూళనకై ప్రమాణం చేస్తే ప్రజలు హర్షిస్తారని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి చురకలంటించారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన రెండు నెలలలోనే అరాచక పాలన మొదలైందని తెలిపారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని కామనూరు గ్రామంలో స్వయానా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సోదరుని కుమారుడు ఎన్‌విఆర్‌ఆర్ పేరుతో ఉన్న టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని విమర్శించారు. గతంలో వైసిపి నేతలు కొంతమంది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించిన నేపథ్యంలో తమపై ఇసుక మాఫియా అని విమర్శించిన టిడిపి నాయకులు టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలించడంపై సమాధానం చెప్పాలన్నారు. అలాగే వైసీపీ పాలనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని గగ్గోలు పెట్టిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పురపాలక సంఘం పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ జంబాపురం లక్ష్మిదేవి భర్త జంబాపురం రామాంజనేయ రెడ్డి రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయాలపై సమాధానం చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే సుమారు 120మంది రేషన్ డీలర్లను తొలగించి టిడిపి నాయకులకు కట్టబెట్టారని విమర్శించారు. వారందరిని పిలిపించి అక్రమంగా రేషన్ బియ్యం తరలించకుండా ప్రజలకు చేరులా వారితో ప్రమాణం చేయించాలని సూచించారు. అలాగే అక్రమ ఇసుక తరలింపుపై టిడిపికి చెందిన నాయకులతో ప్రమాణం చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జీలాని, అనిల్‌కుమార్, వైసీసీ నాయకులు పోసా భాస్కర్ పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యానికి తమ కుటుంబానికి సంబంధం లేదు

కేవలం తమ కుటుంబంపై వైసీపీ బురదజల్లే ప్రయత్నం

టిడిపి నాయకులు జంబాపురం రామాంజనేయ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో రెవెన్యూ అధికారులు తమ ఇంటి పక్కల రామకృష్ణ ఇంటిలో పట్టుకున్న అక్రమ రేషన్ బియ్యానికి తన కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని కేవలం వైసిపి నాయకులు తమ కుటుంబంపై బురదజల్లడమే నని టిడిపి నాయకులు జంబాపురం రామాంజనేయ రెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చే వస్తువులు ఏవైనా అమ్ముకునే పరిస్థితిలో తమ కుటుంబం లేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైసిపి నాయకుల నేతృత్వంలో ఎంతోమంది అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేసుకున్న సంగతిని ఆయన గుర్తుచేశారు. బియ్యం మాఫియా వ్యాపారులను ప్రోత్సహించింది వైసీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. వైసీపీకి చెందిన కొందరూ సోషల్ మీడియా ప్రతినిధులు తమ ఇంటిలో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉందని సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారం చేయడం బాధాకరం అన్నారు. తమ కుటుంబం ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులే చేస్తాం కానీ వైసీపీ నాయకుల లాగా అవినీతి అక్రమాలకు పాల్పడమని తెలిపారు. తమపై దుష్ప్రచారం చేసి తమ కుటుంబ గౌరవాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసిన సోషల్ మీడియా వైసీపీ ప్రతినిధులపై పోలీసులకు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. తమపై దుష్ప్రచారం చేసిన వారిని వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐదో వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తీర్ఘకాలికంగా రాచమల్లు వారి రాజన్న క్యాంటీన్ కొనసాగిస్తామన్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాజన్న క్యాంటీన్ ఎప్పుడు ప్రారంభిస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మునీర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలి



ఖాజీపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు తాము పండించే పంటల వివరాలను ఈ-క్రాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు తెలిపారు. మండల పరిధిలోని తుడుముల దిన్నెలో ఆయన శనివారం క్షేత్ర పర్యటన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు వ్యవసాయ సహాయకుల ద్వారా విధిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ నమోదు వల్ల రైతులకు వ్యవసాయ పంట నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడి అందుతాయి అన్నారు. పత్తి పంట వేసిన రైతులు పొలంలో పళ్లెం అట్టలను ఏర్పాటు చేసుకోవాలని రైతులను కోరారు. అనంతరం ఖాజీపేటలోని ఎరువుల దుకాణాలను సందర్శించి ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను విక్రయించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి నాగార్చాన,వీఏఏ జమాలమ్మ,సర్పంచ్ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నేడు గాలివీడులో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పర్యటన

గాలివీడు, ఆగస్టు 24(ప్రభాతవార్త):

నేడు గాలివీడులో రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పర్యటించనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్యారంపల్లి గ్రామం గీదరవాండ్లపల్లెలో టీడీపీ నాయకులు గీదర ఈశ్వరరెడ్డి కుమారులు గీదర ధర్మారెడ్డి, నాగభూషణ్‌రెడ్డి(ఎన్ఆర్ఐ) ఇస్తున్న విందులో ఆయన పాల్గొననున్నారు. ఆయనతో పాటు వారి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు సమస్యలు అభివృద్ధి పనులపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

## గర్భినీల నమోదు తప్పనిసరి చేయాలి

-కోనంపేట ప్రాథమిక వైద్యాధికారి సిద్దయ్య

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 24,ప్రభాతవార్త:



సంపూర్ణ అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో సాధిద్దామని కోనంపేట ప్రాథమిక వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు శనివారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు అంగన్వాడి సైపర్వైజర్లుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నీతి అయోగ్ అధికారి వెంకట్రామీ రెడ్డి డాక్టర్ సిద్దయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతిఅయోగ్ భాగంగా సంపూర్ణ అబియోయాన్ లక్ష్యంలో గర్భిణీల నమోదు తప్పనిసరి చేయాలని గర్బం దాల్చిన మహిళల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ హాస్పిటల్స్ లో నమోదు చేయాలని,ప్రతి నెలా సమయాను సారంగా పరీక్షలు చేయించుకొని,పౌష్టికాహారం,మందులు సకాలంలో తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.డయోబెటిస్,హైపర్ టెన్షన్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునేలా అధికారులు వివరించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని,గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.రవీంద్ర,సూపర్వైజర్ సరస్వతి, ఎమ్ఎల్‌హెచ్‌పి మరియు ఏఎన్ఎమ్‌లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐగా రామకృష్ణారెడ్డి బాధ్యతలు

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐగా రామకృష్ణారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. కమలాపురంలో సీఐగా పని చేస్తూ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## చీర కొంగు వెనుక చక్రంలో ఇరుక్కొని కింద పడిన ఘటనలో చికిత్స పొందుతు మహిళ మృతి

ముద్దనూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణం సౌభాగ్యనగర్‌కు చెందిన రామలక్షుమ్మ, తన కొడుకు ఇరువురు కలిసి గురువారం నాడు సొంత పని నిమిత్తం జమ్మలమడుగు నుంచి ముద్దనూరు వైపు వెళుతుండగా ముద్దనూరు సిలువ సమీపంలో ద్విచక్ర వాహణంలో వెళుతుండగా ప్రమాదవశాత్తు చీర కొంగు వెనుక చక్రంలో ఇరుక్కొని వాహణంపై నుంచి క్రింద పడడంతో రామలక్షుమ్మ తలకు బలమైన గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కొరకు రామ లక్షుమ్మను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రభుత్వ అధికారులకు ఆహ్వానం

జమ్మలమడుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త:

త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ఆగస్టు 26వ తేదీ ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది. వేడుకల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను జమ్మలమడుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్‌కు అందించి ముఖ్య అతిథులుగా ఆహ్వానించినట్లు త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు రంగనాయకులు తెలిపారు.

### డాక్యుమెంట్స్ పోయినవి

షేక్ మహబూబ్‌జాన్, భర్త షేక్ మహబూబ్ బాషా, 1/90-సి, లాలాస్ట్రీట్, లక్కిరెడ్డిపల్లి (మండల్ అండ్ విలేజ్), అన్నమయ్య జిల్లా - 516257. పాస్‌పోర్ట్ నెంబర్ : N9455810 గల పాస్‌పోర్ట్ పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరు. 9676177169.

# ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటాలి

జనసేన నాయకుల పిలుపు

పెనగలూరు, ఆగష్టు 24, ప్రభాతవవార్త :



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మ దినాన్ని పురస్కరించుకుని సెప్టంబర్ 2వ తేదీన మండలంలోని ప్రతి జనసేన కార్యకర్త తప్పని సరిగా ఒక మొక్కను నాటాలని జనసేన నాయకులు అలిసెట్టి నవీన్ రాజ్ అబ్బుల్ మోషిద్ లు అన్నారు. శనివారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి కార్యకర్త తప్పని సరిగా ఒక మొక్కను నాటాలని తెలిపారు. జనసేన మూల సిద్ధాంతం అయిన పర్యావరణాన్ని పరిరక్షించేఅభివృద్ధి ప్రస్థానంలలో బాగంగా ఆయప జన్మధిన వేడుకల రోజున ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. చెట్టే మనిషి మనుగడకు కారణమని మనకి తొడఉూ నీడతో పాటు ఆరోగ్యాన్ని, ధరణికి అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను హరితాంధ్రప్రదేశ్‌గా చేయాలన్నారు. ఈ కార్యక్రమమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసభలు నిర్వహించడం హర్షణీయం

వేంపల్లె, ఆగష్టు 24, ప్రభాతవార్త ః



రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్య సాధనలో గ్రామసభలు తొలి అడుగులన్నారు.వింకా చేయాల్సింది చాలా ఉందన్నారు. స్థానిక ప్రభుత్వాలు కాంగ్రెస్ మానస ప్రభుత్వాలని, రాజ్యాంగంలోని 11, 12 షెడ్యూల్ ద్వారా గ్రామీణ, పట్టణ, స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు కల్పించిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ఉపాధిహామీ పథకం పనులకు ఆమోదం తీసుకోవడం రూ.2500కోట్లు విడుదల చేయడం ముదావహమని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని, సచివాలయాలను స్థానిక ప్రభుత్వాల పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, అప్పుడే నిజమైన గ్రామస్వరాజ్యం అన్నారు.

# విస్డం స్కూల్ నందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

నందలూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త:



నందలూరు మండల నాగిరెడ్డి పల్లె మేజర్ పంచాయతీ లోని ఆరవపల్లి గ్రామం నందు గురుజాడ నగర్ లో ఉన్న విస్డం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శ్రీ కృష్ణుడు,గోపిక వేషధారణలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వలిమి రాధ,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన ఆలయాలు

– శ్రావణమాసంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

గాలివీడు, ఆగష్టు 24(ప్రభాతవార్త):



శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా పలు దేవాయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, కుమ్మర పల్లి చెరువుకట్టపై ఉన్న ఆంజనేయస్వామి ఆలయం, గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం, గోరాన్‌చెరువు గుట్ట గట్టు ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రావణ మాసం దృష్ట్యా గాలివీడు పట్టణంలోని బ్రాహ్మణవీధిలో కొలువైఉన్న పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ఆనంద్ ఆచార్యుల ఆధ్వర్యంలో మూలవిరాట్‌మూర్తికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, నైవేద్యాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. అనంతరం దాతల సహకారంతో దాదాపుగా 400 మంది భక్తులకు అన్నప్రసాదాలను వితరణ గావించారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రావణమాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# న్యాక్ పీర్ టీం మెంబర్ కోఆర్డినేటర్‌గా ఆచార్య బి. శ్రీనివాసులు నియామకం

–హర్షం వ్యక్తం చేసిన వైవీయూ

వైవీయూ, ఆగష్టు 23, ప్రభాతవార్త:



యోగి వేమన విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ ప్రొఫెసర్ ఆచార్య బాయినేని శ్రీనివాసులు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్ఎఎసి) పీర్ టీంలో మెంబర్ సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఈ టీం మద్యప్రదేశ్ రాష్ట్రంలో భోపాల్‌లో ఉన్న గవర్నమెంట్ సంజయ్ గాంధీ స్మృతి పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాలను ఈ నెల 28వ తేదీన సందర్శించనుంది. ఈ బృందం ప్రొఫెసర్ శ్రీనివాసులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వైస్ చాన్సలర్, ప్రొఫెసర్స్ ఉన్నారు.ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఆచార్య శ్రీనివాసులు మహారాష్ట్రలోని మయానిలో ఉన్న ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజికి న్యాక్ పీర్ టీం బృందంలో నియమితులయ్యారు. ఆచార్య బాయినేని శ్రీనివాసులు వైవీయూ ఎకనామిక్స్ విభాగాధిపతిగా, పలు రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు పొలిటికల్ సైన్సు, ఎకనామిక్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ చెర్మెన్‌గా కొనసాగుతున్నారు. వైవీయూ యూనివర్సిటి ఫైనాన్స్ కమిటి మెంబర్‌గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ఆర్టీఐ యాక్టుపిఐఓగా, నేషనల్ అండ్ స్టేట్ ఈవెంట్ కమిటి కన్వీనర్‌గా పనిచేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్‌గా ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. కర్నూలు ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్‌గా, రాయలసీమ యూనివర్శిటి రిజిస్ట్రార్ (ఎఫ్ఎసి)గా పని చేశారు. ఆచార్య శ్రీనివాసులు ప్రతిష్టాత్మకమైన న్యాక్ పీర్ బృందంలో నియమితులు కావడం పట్ల విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు పి. పద్మ, అధ్యాపకులు, స్కాలర్‌లు, విద్యార్థులు అభినందించారు.

# శ్రీచైతన్యలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

వేంపల్లె, ఆగష్టు 24, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. అలాగే కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్యరెడ్డి, చేతన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదులో ముందుండాలి

జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు సాయిలోకేష్



మదనపల్లె, ఆగష్టు 24 ప్రభాతవార్త :

బిజెపి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే రాజంపేట పార్లమెంటరీ జిల్లా ముందుండాలని జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీక్రిష్ణ కళ్యాణ మండపంలో సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బిజెపి పార్టీ నాయకులు అందరూ వారి వారి శక్తిమేరకు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు చేసి ముందుండాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఎలా చేయాలో వివరించారు. ఏ ఇంటికి వెళ్ళిన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు ఉన్నారని వారిని గుర్తించి బిజెపి విశిష్టతను తెలిపి సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో బిజెపిని ముందుంచాలన్నారు. అత్యధికశాతం ఓట్లును పొందిన రాజంపేట పార్లమెంటులో సభ్యత్వ నమోదులో అత్యధికంగా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు, పోతుకుంట రమేష్‌నాయుడు, కార్యవర్గ సభ్యులు పి.సురేష్, పార్లమెంటరీ ఇన్‌చార్జ్ చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, నాయకులు గోపాల్‌రెడ్డి, క్రిష్ణయాదవ్, ఓసూరి కిరణ్, పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, భగవాన్, ఎం.వేణు తదితరులు పాల్గొన్నారు.

# 'రాజు' లో ఘణంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

రాజంపేట అర్బన్, ఆగష్టు 24, ప్రభాతవార్త:



ఈనెల 26న కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రాజు స్కూల్‌లో ముందస్థు కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపిక వేషధారణలతో సందడి చేసి అలరించారు. పలువురు విధ్యార్థులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టే సమయంలో విధ్యార్థుల ఆనందానికి ఆకాశమే హద్దు అయింది. ఇదిలా ఉంటే అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషశారణలో సందడి చేయడం చూసి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రఘురామరాజు, హెడ్ మాష్టర్ మోహన్ రెడ్డి, చిన్న తరగతుల ఇంచార్జ్ హబీబ్, కృష్ణవేషిన రతిదేవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే రీజెన్సి నలందా విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సీఈఓ కె.జయచంద్ర మాట్లాడుతూ హిందూ ఇతిహాసాలలో శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీ కృష్ణుడు జన్మదినమని దీన్నె కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని కూడ పిలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యస్.సుబ్బరాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాల్ఫిన్డేల్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి

రైల్వేకోడూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ఫిన్డెల్ పాఠశాల నందు కరస్పాండెంట్ పంజం సుకుమార్ రెడ్డి సృజినిల ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో సత్యభామల కోలహలాలను అద్భుతంగా ఉపాధ్యాయులు రూపొందించారు.అనంతరం వారు వేసిన వేషాలు కట్టుబాట్లు అందరినీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నందు అన్ని పండగలను నిర్వహిస్తామని పండుగ 1 వివరాలను ఇతర తరాలకు గుర్తుండేలా చిన్నారులను రూపొందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాలకుమార్,చగయ్య డాల్ఫిన్ డేల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలోనే పంచాయతీలకు మహర్ధశ

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు

రాజంపేట అర్బన్, ఆగష్టు 24, ప్రభాతవార్త:



చంద్రబాబు నాయుడు హయాంలోనే గ్రామ పంచాయతీలకు మహర్ధశ పట్టిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. పంచాయతీల్లో జవాబు దారితనం పెంచేలా, పారదర్శక పాలన జరిగేలా చూస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సభలతో పల్లెలకు యేమికావాలో ప్రజలే తీర్మాణం చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నాడు చీకటి, నేడు వెలుగులు కనిపిస్తున్నాయని అన్నారు. సర్పంచులకు పదవి తప్ప పవర్ ఇవ్వని జగన్‌కు నేడు పవర్‌తోపాటు నిధులు ఇచ్చి గౌరవం ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అని కొనిఆడారు. గ్రామాలలో మౌళిక వసతులకు ఈనెలల్లోనే నిధులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. దోచుకోవడం కాదు, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యం అన్నారు. అభివృద్ధి అంటే దోచుకోవడం కాదన్నారు. పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులకు తెలియకుండా నిధులను దోచుకోవడం కాదని, సర్పంచులను గౌరవిస్తూ గ్రామంలో అభివృద్ధికి నిధులు కేటాయించినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ బాష, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీం, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్ పాల్గొన్నారు.

# సంతమార్కెట్‌లోకి కార్యాలయాలను మార్చండి



వేంపల్లె, ఆగష్టు 24, ప్రభాతవార్త ః

వేంపల్లె పంచాయతీ పరిధిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, పోస్టాఫీసులు ప్రస్తుతం బాడుగ భవనాల్లో నడుస్తున్నాయని, వాటిని సంత మార్కెట్‌లోకి ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి కోరారు. శనివారం కడపలోని కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు శివశంకర్‌ను ఆయన కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ రెండు కార్యాలయాలు ప్రస్తుతం ఊరికి దూరంగా ఉన్నాయని, వాటిని సంతమార్కెట్‌లోని భవన సముదాయంలోకి మారిస్తే ప్రజలకు కూడా దగ్గరవుతుందని ఆయన కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి సోదరుడు, దేవిరెడ్డి శేషారెడ్డి పాల్గొన్నారు.

# మానవ జీవన మనుగడకు మొక్కలే జీవనాధారం

మున్సిపల్ కమిషనర్, ఎంవీఐ

బద్వేలు అర్బన్, ఆగష్టు 24(ప్రభాతవార్త):



మానవ జీవిత మనుగడకు మొక్కలే జీవనాధారమని మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి, ఎంవీఐ శేఖర్ రావులు పేర్కొన్నారు. బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటిలో భాగంగా శనివారం పట్టణంలోని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా సుమారు 10వేల మొక్కలు నాటడంలో భాగంగా ముందుగా 120 కానుగ చెట్లు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమిషనర్, ఎంవీఐలు మాట్లాడుతూ మొక్కల ఆవశ్యకతను గుర్తించి ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి బద్వేలు పట్టణ అభివద్ధి కమిటి పేరును సార్థం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇందుకు తమవంతు తోడ్పాటు తప్పక ఉంటుందన్నారు. అనంతరం కమిటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, అసోసియేట్ అధ్యక్షులు పెద్దిరెడ్డి, సతీష్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆవాజ్ కమిటి అధ్యక్షులు సత్తార్, వికలాంగుల అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు, బాలరాజు తదితరులు మాట్లాడుతూ పట్టణాభివృద్ధికై తమవంతు తోడ్పాటు తప్పక అందిస్తామని ఇందులో భాగంగానే శివాలయం రోడ్డు నుంచి బయనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకు ప్రజల సహకారం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ బి.మునెయ్య, రిటైర్డ్ డిప్యూటి సివిల్ సర్జన్ మరియు పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్, లీగల్ అడ్వైజర్ మురళి, మీడియా ఇన్‌చార్జి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు మారెళ్ల శ్రీనివాసులు, పి.శ్రీనివాసులరెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇండ్ల ఓబలేసు, బాలయ్య, పూలే ఆశయ సాధన సమితి సభ్యులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోష్టిక ఆహారం పై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 22,ప్రభాతవార్త:



ప్రతి గర్భవతికి పోష్టిక ఆహారం పై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఒ పద్మావతి పేర్కొన్నారు.గురువారం కోనంపేట సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే గర్భవతులకు ఆకు కూరలు, పప్పుదినుసులు,పాలు,గుడ్లు అందించాలన్నారు.గర్భవతులు ఆరోగ్యసూత్రాలు పాటించాలని ప్రతి నేల క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. బాలమృతం,ఫ్రైట్‌ర్యాషనప్పుడ్డను అందించాలన్నారు.బేటి పడావో బేటి బచావో కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు.అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అ ఒగన్వాడి సూపర్వైజర్లు దాద్ బి.తులసమ్మ,లక్ష్మీ దేవి,హైమావతి,ఎమ్మెస్ కే,సోషల్ వర్కర్ ప్రశాంతి కుమారి,జి ఎస్ ఎం కే అంజనమ్మ అంగన్వాడి కార్యకర్త సీమ,అంజున్ బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కడప వైద్యవిభాగం, ఆగష్టు 24, ప్రభాతవార్త:



స్థానిక పకీరుపల్లిలోని నారాయణ విద్యా సంస్థలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం చెన్నకేశవరాజు పాల్గొని కృష్ణాష్టమి వేడుకల గురించి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికలుగా అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ రవికుమార్, ఏవో విజయ్‌కుమార్, కోఆర్డినేటర్లు వినోద్‌కుమార్, అకడమిక్ డీన్ యధుకృష్ణ, వైస్‌ప్రిన్సిపాల్స్ మల్లీశ్వరి, మనీషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.


# అన్నదానం పుణ్య కార్యక్రమం

కడప వైద్యవిభాగం, ఆగష్టు 24, ప్రభాతవార్త:



రామాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పుణ్యకార్యమని కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప గారి మాధవిరెడ్డి అన్నారు. స్థానిక ఏఎస్ఆర్ నగర్‌లోని కోదండ రామాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మూడో శనివారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అందులో భాగంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం పుణ్యకార్యమని మంచి శుభదాయకమని ఆలయ కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ వీర భాస్కర్‌రెడ్డి, సెక్రటరీ పెద్ద ఆంజనేయ ఆచారి, జాయింట్ సెక్రటరీ శివ, ధనుంజయ, రామాంజి, చిన్న, మహిళలు, పిల్లలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా: సుండుపల్లె, వాయల్పాడు, కలకడ, మొలకలచెరువు

కడప జిల్లా: ఒంటిమిట్ట, కమలాపురం, చెన్నూరు, యర్రగుంట్ల, అట్లూరు, సిద్ధవటం, బద్వేలు రూరల్, కలసపాడు

మీ పూర్తి బయోడేటాతో 24వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086